జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 5-7-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 388 పేజీలు: 4 వెల: రూ.7




# ఆటోలు.. మృత్యు వాహనాలు

* ఆటోల్లో కిక్కిరిసి విద్యార్థులను తీసుకువెళుతున్న డ్రైవర్లు * తల్లిదండ్రులు సైతం పట్టించుకోని వైనం * జిల్లాలో ఏదోచోట ప్రమాదం * దేశవానిపేట వద్ద ఆటో బోల్తా * ఆరుగురు విద్యార్థులకు గాయాలు * పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్న మారని డ్రైవర్ల తీరు

**శ్రీకాకుళం క్రైం, జూలై 4 (వార్త):** జిల్లాలోని పలు ఆటోలు మృత్యువాహనాలను తలపిస్తున్నాయి. ఆటోల్లో డ్రైవర్లు కనీస నిబంధనలు పాటించడం లేదు. పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను తరలిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. సరైన సమయానికి బస్సులు రాక, లేక తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోల్లో కిక్కిరిసి వెళుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులను తరలించే ఆటోలను చూస్తుంటే ఒళ్లు జలదరిస్తుంటుంది. తమ పిల్లలు పాఠశాలకు వెళ్లి వచ్చే వరకూ తల్లిదండ్రుల్లో ఆందోళన చెందుతునే ఉన్నారు. ఒక్కో ఆటోలో పదిమందికి మించి విద్యార్థులను డ్రైవర్లు తీసుకువెళుతుంటారు. అసలే రోడ్లు అంతంత మాత్రం, ఎక్కడికక్కడ గోతులు ఉండడంతో ఆటోలు ప్రమాదాలకు గురైన విద్యార్థులు గాయాలపాలవుతుంటారు. జిల్లాలో చాలా వరకు గ్రామాలకు బస్సు సదుపాయం లేదు. దీంతో ఆటోలే శరణ్యం. దీన్ని అదునుగా చేసుకుని ఆటో డ్రైవర్లు ప్రయాణికులను, విద్యార్థులను కిక్కిరిసి తరలిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. హిరమండలం నుంచి పాతపట్నం వెళ్లేందుకు ఒకటి రెండు బస్సులే ఉన్నాయి. ఈ రూట్‌లో గతంలో అధికంగానే ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిచేవి. ఆటోలు ఈ రూట్‌లో ఎక్కువగా తిరగడంతో బస్సు ఎక్కేవారు తగ్గడంతో సంబంధిత అధికారులు ఈ రూట్‌లో బస్సు సర్వీసులను నిలిపివేశారు.

పోలీసులు పలుమార్లు ఎక్కడికక్కడ ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తుండడమే గాకుండా కొరడా విదిలిస్తునే ఉన్నారు. ఆటో డ్రైవర్లు సైతం తక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకుంటే తమకు గిట్టుబాటు కావడం లేదని, పెట్రో, డీజిల్ ధరలు పెరిగిపోయాయని, దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువమందిని తీసుకువెళ్లాల్సివస్తోందని వాపోతున్నారు.

## విద్యార్థులను తరలిస్తున్న ఆటో బోల్తా

పోలాకి మండలం పిరువాడ నుంచి 12 మంది విద్యార్థులు ఈదులవలస ఆదర్శ పాఠశాలకు తరలిస్తున్న ఆటో దేశవానిపేట శివారులో ఒక దాబా వద్ద ప్రమాదానికి గురైంది. ఆటో టైరు పేలడంతో అదుపుతప్పి పక్కనే పిల్ల కాలువలోకి బోల్తా పడింది. దీన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన వచ్చిన ఆటోను పక్కకు తీశారు. నరసన్నపేట ఇందిరానగర్‌కు చెందిన కె.శ్యామ్‌చరణ్, పిరువాడకు చెందిన కె.కామేశ్వరి, పి.కుసుమ కావ్య, వై.గీతతోపాటు రాళ్లగోదాయివలసకు చెందిన గొల్లంగి గుణశ్రీ, జమ్ము జంక్షన్‌కు చెందిన వి.జాగృతికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే స్థానికులు ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందజేశారు. క్షతగాత్రుల్లో శ్యామ్‌చరణ్‌కు బలమైన గాయాలు కావడంతో రిమ్స్‌కు తరలించారు. పాఠశాలకు వెళ్లే ఆటో బోల్తా పడిందని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతూ ఆసుపత్రికి పరుగులు పెట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలిపారు.



## వివాహేతర సంబంధం... ప్రాణాలు తీసింది!

* వీడిన మర్డర్ మిస్టరీ * అన్నా, బావలతో వివాహేతర సంబంధం * 45 రోజుల్లో కేసు ఛేదించిన పోలీసులు * అదుపులో నిందితుడు రామారావు

**పలాస, జూన్4 (వార్త):** ఉద్దానంలో సంచలనం రేపిన వరుస హత్యల కేసు మిస్టరీ వీడింది. జంట హత్యల కేసును మందస పోలీసులు ఛేదించారు. నిందితుడు పలాస మండలం మహాదేవపురానికి చెందిన ముడియా రామారావును పోలీసులు శుక్రవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు కేసు వివరాలను వివరించారు. సోంపేట మండలం పాలవలసకు చెందిన గోకర్ణ ఈశ్వరరావు, రాజేశ్వరిల హత్య కేసులో చిక్కుముడి వీడిందని తెలిపారు. పాలవలసకు చెందిన గోకర్ణ రాజేశ్వరితో ఆడపడుచు భర్త రామారావు అక్రమ సంబంధం నెరిపినట్టు తెలిపారు. రాజేశ్వరి భర్త చంద్రశేఖర్ సౌదీలో ఉంటున్నట్టు తెలిపారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలని, రాజేశ్వరి అవసరాలు తీర్చుతూ అక్రమ సంబంధం కొనసాగించాడని వివరించారు. రాజేశ్వరి ఎదురింటిలో ఉన్న గోకర్ణ ఈశ్వరరావుతోనూ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్టు తెలుసుకున్న నిందితుడు రామారావు ఆయన్ని అంతం చేయడానికి ప్లాన్ చేశాడన్నారు. పథకం ప్రకారం మే17న రాత్రి పాలవలస గ్రామదేవత సంబరాల్లో ఈశ్వరరావుకు మద్యం తాగించి సమీపంలోని జీడితోటలో రామారావు హత్య చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈశ్వరరావును హత్య చేసినట్లు రాజేశ్వరికి రామారావు తెలిపాడని, ఈశ్వరరావును హత్య చేసిన విషయం అందరికీ చెప్పేస్తానని బెదిరిస్తూ, ఆర్థిక అవసరాలు తీర్చాలని రాజేశ్వరి తరచూ రామారావును వేధించేదని డీఎస్పీ తెలిపారు. దీంతో రాజేశ్వరిని హత్య చేయాలని రామారావు నిర్ణయించుకున్నాడన్నారు. పాలవలస నుంచి పిడి మందసలో బంధువుల ఇంటికి వచ్చిన రాజేశ్వరిని జూన్ 11న మోటార్ బైక్‌పై ఎక్కించుకొని పితాతోళి జీడితోటల్లోకి తీసుకువెళ్లినట్టు తెలిపారు. రాజేశ్వరితో కొంత సమయం గడిపిన అనంతరం ఆమెతో గొడవపడి బీరు బాటిల్‌తో కొట్టి చంపినట్లు విచా రణలో నిందితుడు రామారావు అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు. రాజేశ్వరి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి జంటహత్యలకు పాల్పడిన నిందితుడిపై హత్యా నేరంతో పాటు పలు సెక్షన్ల కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు వెల్లడించారు. దీని కోసం కాశీబుగ్గ సీఐ, మందస ఎస్ఐతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేసి కేసును ఛేదించినట్టు తెలిపారు. సమావేశంలో కాశీబుగ్గ రూరల్ సీఐ ఎం.తిరుపతిరావు, సోంపేట సీఐ మంగరాజు, మందస ఎస్ఐ కృష్ణప్రసాద్, సిబ్బంది గవరయ్య, షన్ముఖరావు, ప్రసాద్, రామారావు, లక్ష్మణమూర్తి తదితరులు ఉన్నారు.

# మరో 82 మంది పోలీసులకు బదిలీ

* మొదటి విడత 221 మందికి * 650 మంది గ్రామ మహిళా పోలీసులకు సైతం స్థానచలనం * ఎస్పీ ఆధ్వర్యంలోనే సజావుగా బదిలీలు



**శ్రీకాకుళం క్రైం, జూలై 4 (వార్త):** జిల్లాలో మరో 82 మంది పోలీసులకు బదిలీ అయింది. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీ చేశారు. రెండోవిడతగా మరో 82 మందిని స్థానచలనం చేశారు. 7 ఏఎస్సైలు, 15 మంది హెచ్‌సీలు, 60 మంది కానిస్టేబుళ్లకు బదిలీ అయింది. తొలివిడతలో 221 మందిని బదిలీ చేసిన విషయం తెలిసిందే. అలాగే గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న మహిళా సంరక్షణ పోలీసుల బదిలీ ప్రక్రియ కూడా పూర్తయింది. జడ్పీ సమావేశ మందిరంలో ఎస్పీ మూడు రోజుల పాటు కౌన్సెలింగ్ పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాలో 850 మందికి ఐదేళ్లు సర్వీసు పూర్తయిన 650 మందికి బదిలీ చేశారు.




## త్వరలో మరో 46 మందికి.. చిట్టా రెడీ!

* సిద్ధమైన రెండో జాబితా * ఈసారి జిల్లా పోలీసు కార్యాలయం నుంచే అధికమంది * ఎవరెవరు ఉంటారోనని కొందరిలో గుబులు * బదిలీ అయిన వారంతా ఆయా స్టేషన్లలో విధుల్లోకి * రికమండేషన్లు పనిచేయక పోవడంతో తలలు పట్టుకుంటున్న కొందరు

**శ్రీకాకుళం క్రైం, జూన్ 24 (వార్త):** జిల్లా పోలీసు శాఖలో అనేక ఏళ్ల నుంచి పాతుకుపోయిన వారిని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి బదిలీ చేసిన సంగతి తెలిసిందే. బదిలీ అయిన వారంతా మంగళవారం సాయంత్రంలోగా ఆయా స్టేషన్లలో విధుల్లో చేరాలని, అక్కడి నుంచి వారు జాయిన్ అయినట్టు రిపోర్టును జిల్లా పోలీసు కార్యాలయానికి పంపించాలని ఆదేశాలు కూడా ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో బదిలీ అయిన వారంతా ఆయా స్టేషన్లలో విధుల్లో చేరారు. బదిలీ అయిన వారితో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారికి ఆయా స్టేషన్లకు బదిలీ చేశారు. మొదటి విడతగా 18 మంది ఏఎస్ఐలు, 63 మంది హెచ్‌సీలు, 139 మంది కానిస్టేబుళ్ల బదిలీ అయింది. అయితే మరికొంతమంది ఆయా స్టేషన్లతో పాటు జిల్లా పోలీసు కార్యాలయంలో పాతుకుపోయి ఉన్నారు. వారంతా హమ్మయ్య.. మేం సేఫ్ అనుకున్నారు. మరో విడత బదిలీలు ఉన్నాయంటూ వార్త బయటకు వచ్చింది. 46 మందితో మరో జాబితా సిద్ధంగా ఉందని, త్వరలో వారికి కూడా బదిలీ అవుతుందని జిల్లా పోలీసు కార్యాలయంలోని కొందరు గుసగుసలాడుతున్నారు. ఈ జాబితా ఎస్పీ టేబుల్‌పై ఉందని సమాచారం. ఆ జాబితాలో తమ పేరు ఉందా లేదా అని కొందరు కానిస్టేబుల్ నుంచి హెచ్‌సీ, ఏఎస్ఐ స్థాయి అధికారులు జిల్లా పోలీసు కార్యాలయంలో తమకు తెలిసిన వారిని వాకబు చేసుకుంటున్నారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పారదర్శకంగా, తన వద్ద ఉన్న నిక్కచ్చి నివేదికలతో బదిలీలు చేస్తుండడంతో.. దూర ప్రాంతాలకు బదిలీ కాకుండా ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. పోలాకి, నరసన్నపేట, నందిగాం మండలాలకు చెందిన కొందరు పోలీసులు, హెచ్‌సీలు, ఏఎస్ఐలు అదే పోలీస్‌స్టేషన్లలో ఎన్నో ఏళ్లుగా పాతుకుపోయారు. వారు రికమండేషన్ చేసుకుని మరీ అక్కడ విధులు నిర్వహిస్తున్నారు. ఈసారి అటువంటికి స్థానచలనం జరిగే అవకాశం ఉందన్న వార్త గుప్పుమంటోంది. ఏయే స్టేషన్లలో ఖాళీలు ఉన్నాయన్నది పూర్తిగా నివేదిక తెప్పించుకుని అక్కడి పరిస్థితులను దృష్ట్యా బదిలీలు చేస్తున్నట్టు తెలుస్తోంది. పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది కొరతను అధిగమించేలా ఎస్పీ అన్ని చర్యలు చేపడుతున్నారు.




## అల్లూరి వీరత్వం.. యువతకు మార్గదర్శకం

జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్



3లో

## మత్స్యకారుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

మంత్రి అచ్చెన్నాయుడు



4లో

## కృష్ణావతారంలో జగన్నాథుడు

**శ్రీకాకుళం, జూలై 4 (వార్త):** జగన్నాథ రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం నగరంలోని ఇల్లిసిపురంలోని గుండిచా మందిరంలో జగన్నాథ, బలభద్ర, సుభద్రా దేవిలను ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం జగన్నాథ స్వామి శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు సుభాష్ చంద్ర పండా నిర్వహించారు. శనివారం మారు రథ యాత్ర ఉంటుందని, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని నిర్వాహకులు బాలు పాణిగ్రాహి పేర్కొన్నారు.



## కువైట్‌లో ఉద్యోగాలకు ..
## దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, జులై 4(వార్త):** కువైట్‌లో సిరామిక్ ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్, సీలింగ్, పెయింటర్ ఉద్యోగ నియామకాల కోసం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భారీ నియామక డ్రైవ్ చేపట్టినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఉరిటి సాయికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుష అభ్యర్థులు 25 నుంచి 50 ఏళ్ల లోపు ఉండాలని, ఐటీఐ, డిప్లొమాతో 3 నుంచి 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఇంగ్లీష్, హిందీ వచ్చి ఉండాలన్నారు. సూపర్‌వైజర్ ఉద్యోగానికి నెలకి రూ.70,000, వర్కర్ ఉద్యోగానికి రూ.56,000 చెల్లిస్తారన్నారు. కాంట్రాక్ట్ కాలం రెండేళ్లు ఉంటుందన్నారు. ఉచిత వసతి, వైద్య సదుపాయాలు, రవాణా సౌకర్యం, వీసా ప్రాసెసింగ్ తో పాటు స్వదేశానికి ఒక్కసారి వచ్చి పోవటానికి టిక్కెట్ సౌకర్యం కల్పిస్తారన్నారు. వివరాలకు 988853335, 8712655686, 8790118349, 8790117279 నెంబర్లలో సంప్రదించాలన్నారు. అభ్యర్థులు తమ బయోడేటాను డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు, పని అనుభవం, విద్యార్హత ధ్రువపత్రాలతో స్కిల్ ఇంటర్నేష నల్ ఎట్ ది రేటాఫ్ ఏపీఎస్ఎస్డీసీ.ఇన్‌కు పంపాలన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 12లోగా తమ రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకోవాలని కోరారు.

# ఫసల్‌బీమాను సద్వినియోగం చేసుకోండి

**-రైతులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచన**

**-గోడ పత్రిక ఆవిష్కరించిన మంత్రి**



**టెక్కలి, జులై 4(వార్త):** ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపుని చ్చారు. శుక్రవారం ఆయన నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు ఆర్థికసాయం అందించేందుకు బీమా సౌకర్యం వర్తింపజేసినట్లు తెలిపారు. రైతులు తక్కువ ప్రీమియం చెల్లించి అధిక భీమా రక్షణ పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు గోవిందరావు, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

# డిమాండ్స్ సాధనకు ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా



**టెక్కలి, జులై 4(వార్త):** ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతుల ఫైల్‌కు అనుమతి ఇవ్వాలని, ప్రభుత్వమే ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేసి, ఆర్టీసీ సిబ్బందితో నడిపించాలని కోరుతూ శుక్రవారం టెక్కలి గ్యారేజ్ ఎదుట ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా నిర్వహించింది. రీజినల్ సంయుక్త కార్యదర్శి బడే మురళి మాట్లాడుతూ 11వ వేతన పీఆర్సి (పి ఆర్ సి) బకాయిలను, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే చెల్లించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం 12వ పీఆర్‌సీకి ముందు ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలని, పదవీ విర మణ చెందిన ఉద్యోగులందరికీ బకాయిలు వెంటనే చెల్లించాలని, డబల్ డ్యూటీ చేసిన వారికి వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఎస్.మోహన్‌రావు, సీహెచ్ శ్రీను, మూర్తి, పి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్‌లో మాక్‌డ్రిల్

**ఎచ్చెర్ల జులై 4(వార్త):** పైడి భీమవరం ఫార్మాసిటీ వద్ద ఉన్న డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్‌లో శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానుఫ్యాక్చరింగ్ బ్లాక్‌లో స్ప్రేడ్రైయర్ వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌ల సమన్వయంతో మంటలను అదుపు చేసే ప్రక్రియను ప్రదర్శించారు. ఈ డ్రిల్‌ను పరిశ్రమల శాఖ ఉప ముఖ్య తనిఖీ అధికారి ఎల్.అశోక్‌రెడ్డి పర్యవేక్షించారు. ప్లాంట్ సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ వివిధ విభాగాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



# ఉపాధి పనుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలి

**-మొక్కలు నాటి సంరక్షించాలి**

**- అధికారులు, సిబ్బందికి**

**కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం**

**శ్రీకాకుళం, జులై 4(వార్త):** మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ డ్వామా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్అండ్‌బీ, పంచాయతీ రహదారుల వెంట, మండలాల్లో జంగిల్ క్లియరెన్స్ చేసి మొక్కలు నాటాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు, ఉద్యానవన శాఖకు సంబంధించిన సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. ఉపాధి హామీ పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. చెరువు పనులను, చెత్త కుండీలను, ఇంకుడు గోతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి బి. సుధాకర్, ఎపిడిలు పి.రాధ, శైలజ, శ్రీనివాసరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి బి.లవరాజు, ఫీల్డ్ ఆఫీసర్లు, డ్వామా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## జిల్లాలో పలుచోట్ల కార్డన్ అండ్ సెర్చ్

**శ్రీకాకుళం, జులై 4(వార్త):** శ్రీకాకుళం పరిధిలో పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ ఈశ్వరరావు తన సిబ్బందితో చౌదరి సత్యనారాయణ కాలనీలో తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, విస్తృతంగా తనిఖీలు చేశారు. అనుమానిత వ్యక్తులను విచారించి, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు జరిపారు. జేఆర్ పురం, పొందూరు పోలీసుస్టేషన్ పోలీసులు వారి పరిధిలోని పలు గ్రామాల్లో తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనధికార, సరైన వాహనపత్రాలు లేని 19 ద్విచక్ర వాహనాలను జె.ఆర్ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్నారు.

## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారం

**శ్రీకాకుళం, జులై 4(వార్త):** ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన విశాఖ ఏ కాలనీలోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార శ్రీకాకుళ పట్టణ ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ర్యాలీలకు పోలీసుల అనుమతి ఉండాలి



**శ్రీకాకుళం, జులై 4(వార్త):** పోలీసు వారి ముందస్తు అనుమతితోనే శ్రీకాకుళం టౌన్ సబ్ డివిజన్ పరిధిలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, నిరసన, బంద్ నిర్వహించాలని డీఎస్పీ సి.హెచ్.వివేకానంద తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రకటన జారీ చేశారు. వారం రోజుల ముందుగా ఆ ప్రాంత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ వద్ద అనుమతులను తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు ఎంతమంది వస్తున్నారు, ప్రారంభ, ముగింపు సమయం, రూట్, స్థలం వివరాలు నమోదు చేయాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలను, ఉపన్యాసాలను, హింసాత్మక పోస్టర్లను ప్రదర్శించడం వంటివి చేయమని రాతపూర్వక హామీ ఇవ్వాలని తెలిపారు. .

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా
## మాధవ్ ఏకగ్రీవ ఎన్నికపై హర్షం



**శ్రీకాకుళం, జులై 4(వార్త):** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంపై జిల్లా ఓబీసీ మోర్చా కన్వీనర్ సురేష్ బాబు సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు సింగ్ మాట్లాడుతూ ఒక సాధారణ బిజెపి కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్ష స్థానానికి ఎంపిక అయ్యేవరకు మాధవ్ ప్రయాణం యువ రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమన్నారు. రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి భవిష్యత్తులో సొంతంగా రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పార్టీని నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పారాపురంలో
## కంది విత్తనాల పంపిణీ

**కొత్తూరు, జులై 4(వార్త):** పారాపురం గ్రామ పంచాయతీలో శుక్రవారం కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఏవో స్వర్ణలత, సర్పంచ్ కుంచాల రత్నాలమ్మ, ఎంటీ సూర్యనారాయణ రైతులకి సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. పొలాల గట్లపై కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు పెంచడం, కంది, బంతి, మొక్కజొన్న, ఆముదం వంటి పంటలను చీడపీడల నివారణకు ఎలా ఉపయోగించాలో వివరించారు. పెరటి తోటల పెంపకం, కూరగాయల విత్తనాలు వేసే పద్ధతుల గురించి కూడా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దివాకర్, షణ్ముఖ, యూనిట్ ఇన్చార్జి రవి, భూదేవి, చిన్నా, రైతులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 2 కిలోల గంజాయితో యువకుడి అరెస్టు



**ఇచ్ఛాపురం, జులై 4(వార్త):** ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ సమీపంలో గంజాం జిల్లాకి చెందిన కిరా సింధునాయక్(21)ను 2.150కిలోల గంజాయితో ఎస్ఐ ఎం.ముకుందరావు అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఒజ్జు నాయక్‌తో తప్తపాణికి చెందిన గంజాయి వ్యాపారి శరత్ వద్ద ఈ గంజాయిని రూ.5 వేలకు కొని చెన్నైకి తరలిస్తుండగా అరెస్టు చేశామన్నారు.




## రైతాంగానికి ప్రభుత్వ పూర్తి సహకారం

**టెక్కలి, జులై 4(వార్త):** రైతాంగానికి పూర్తి సహకారం అందించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కించరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ దాదాపు 65 శాతం వ్యవసాయంపైనే ఆధారపడిన రాష్ట్రమని, మార్కెట్లో రైతుకు అన్యాయం జరిగితే ఆదుకోవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు రైతుకు కనీస మద్దతు ధర కూడా ప్రకటించకుండా రైతు వెన్ను విరిచిన ఘనత గత ప్రభుత్వానిదని విమర్శించారు. తాను మంత్రిగా రూ.130 కోట్లు ఓట్ ఆన్ అకౌంట్‌లో మార్కెట్ ఇంట్రాన్సిప్ స్కీం కింద పెట్టుబడి పెట్టామని వెల్లడించారు. మార్క్ ఫెడ్ స్కీమ్ ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో వైసిపి వాళ్లు కూడా తమకు ధన్యవాదాలు చెప్పడం మాకు ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషగిరి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## తెలుపు రేషన్ కార్డుదారులను గుర్తించండి



**పలాస, జూలై 4(వార్త):** కొళాయి కనెక్షన్లపై తెలుపు రేషన్ కార్డుదారులను గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు.. మున్సిపల్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన పురపాలక సంఘం కార్యాలయంలో సచివాలయ అడ్మిన్, ఏమినిటీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. కొళాయి లేని తెలుపు రేషన్ కార్డుదారులకు రూ.1200లకే కనెక్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈలు కిరణ్, అలేఖ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మందసలో 10న గురుపూర్ణిమ వేడుకలు



**మందస, జులై 4(వార్త):** మందసలోని శ్రీషిరిడిసాయి ధ్యానమందిరంలో ఈ నెల 10న గురుపూర్ణిమ వేడుకలు, ఆలయ 26వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్టు వ్యవస్థాపకుడు గిన్ని తిరుపతిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మందసలో విలేకరులతో మాట్లాడారు. ఆలయ ప్రధాన అర్చకుడు కొమ్మాజోస్యుల సీతారామ శర్మతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నామన్నారు. ఉదయం 5.15గంటలకు ఓంకార సుప్రభాత తొలిహారతి, 5.45 గంటలకు మంగళస్నా నాలు, క్షీరాభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. విఘ్నేశ్వర పూజ, పుష్పాభిషేకం, బాబా అష్టోత్తర శతనామావళి, చావడి ఉత్సవం, సాయిచాలీసా, విష్ణునామ స్తోత్ర పారాయణం, మహేంద్ర కళామండలి సౌజన్యంతో సంగీతమాధురి గానకచేరి, మహాధుని, మధ్యాహ్నహారతి సాయినారాయణసేవ, కాగడహారతి(సంధ్యాహారతి), శేషహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నా మన్నారు. భక్తులు పాల్గొని, సాయి తీర్థప్రసాదాలు స్వీకరించి, కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పంచాయతీల అభివృద్ధిపై అవగాహన

**పలాస, జూలై 4(వార్త):** పంచాయతీల అభివృద్ధి చేయడంపై అవగాహన కలిగి ఉండాలని డిఆర్‌పి జ్యోతి శ్రీనివాస్ అన్నారు. పలాస మండల పరిషత్ కార్యాలయంలో పలాస, నందిగాం, మెళియాపుట్టి మండలాలకు చెందిన మహిళా సర్పంచ్‌లకు సాధికారతపై ఇస్తున్న శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విషయాన్ని అవగాహన చేసుకొని పాలన చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌పిలు కామరాజు, ఎన్.మన్మథరావు, డిప్యూటీ ఎంపిడిఓ మెట్ట వైకుంఠరావు, ఎఓ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ మన్మధరావు, డిపిఆర్‌సి కోఆర్డినేటర్ పేరాడ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



# అల్లూరి త్యాగం, వీరత్వం యువతకు మార్గదర్శకం : కలెక్టర్



**శ్రీకాకుళం, జులై 4(వార్త):** అల్లూరి సీతారామరాజు త్యాగం, వీరత్వం యువతకు మార్గదర్శకం కావాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జయంతిని కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య పోరాటంలో నిస్వార్థంగా పోరాడిన గొప్ప యోధుడని పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వరరావు, డ్వామా పిడి సుధాకర్‌రావు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అల్లూరి జీవితం ఆదర్శప్రాయం : ఎస్పీ

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి కొనియాడారు. శుక్రవారం అల్లూరి జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి కెవి రమణ, డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఏవో సీ.హెచ్ గోపీనాథ్, సిఐలు దేవుల్లు, శ్రీనివాస్, శ్రీను,ఆర్ఐ, నర్సింగరావు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

**పలాస:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.జె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ, "అల్లూరి సీతారామరాజు జీవితం ఆదర్శప్రాయ మైందని, ఆయన వీరోచితంగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి డా.పి.మధు మాట్లాడుతూ, "అల్లూరి పోరాటం నేటి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ గణపతి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పివి రమణ, శ్రీనివాస పట్నాయక్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.






# అక్రమ కట్టడాలను గుర్తించండి

### మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

**పలాస, జులై 4(వార్త):** అక్రమ కట్టడాలను గుర్తించి, కోర్టులో కేసు నమోదు చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు అన్నారు. మున్సిపల్ కార్యాల యంలో శుక్రవారం ఆయన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫార్మ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇళ్లు నిర్మిస్తున్న వారితో బిల్డింగ్ అప్లికేషన్లు పెట్టించి, వారికి బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిని గుర్తించడానికి సచివాలయ సిబ్బంది సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటింటికీ సుపరిపాలనలో తొలిఅడుగు



**బూర్జ, జులై 4(వార్త):** బూర్జ మండలంలోని ఏపీ పేట గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.విశ్వప్రసాద్, మండల రాంజీ, ఏ.రామకృష్ణ, మజ్జి శ్రీరాములు నాయుడు, పీరుకట్ల సీతబాబు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**మందస, జులై 4(వార్త):** కూటమి ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని క్లస్టర్ ఇన్‌చార్జి దాసరి తాతారావు అన్నారు. దున్నవూరు పంచాయతీ గెడ్డవూరులో తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏడాదిలో సీఎం చంద్రబాబు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో చౌదరి మురళికృష్ణ, యూనిట్ ఇన్‌చార్జి కుప్పిలి వెంకట్రావు, బూత్ కన్వీనర్లు మోహన్, శేషయ్య, లబ్బ షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జులై 4(వార్త):** కేసుపురం పంచాయతీలో శుక్రవారం సుపరిపాల నలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ వివరించారు. వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దక్కత ఢిల్లీరావు, ఎల్.పద్మనాభం, డి.కామేశ్వరరావు, ఎస్.సహదేవ్ రెడ్డి, ఎంసూర్యనారాయణరెడ్డి, పి బాబ్జి, ఆశి మాధవ రెడ్డి, వడ్డి న ధర్మరాజు, పాతిర్ల చంద్రశేఖర్‌రెడ్డి, బి.లోహిదాస్, కోట శంకర్, బి.శ్యామసుందర్, పిట్ట పురుషోత్తం, గుజ్జు భీమరాజు, మాసుపత్రి నీలాద్రిరెడ్డి, సూరి హేమసుందర్, బి.తిరుపతి, పనపాన రుక్మాంగాధర్, ఎం.శంకర్, కుమారస్వామి, జగదీష్, మహిళలు, యువత, పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## వైసీపీ మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అంబటి లక్ష్మణరావు



**ఆమదాలవలస, జులై 4(వార్త):** చిన్న జొన్నవలస గ్రామానికి చెందిన అంబటి లక్ష్మణరావును వైసీపీ మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమిస్తూ, ఆ పార్టీ అధినేత జగన్ ఆదేశాలు జారీ చేశారు. ఆయన నియామకంపై ఆ పంచాయతీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ తనను నియ మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి పాటు పడతానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయనన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి మరింత కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి

**-అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం**

**టెక్కలి, జులై 4(వార్త):** గత ప్రభుత్వ తప్పుడు నిర్ణ యాలతో గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతున్నాయని వాటిని సరిదిద్దేందుకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. శుక్ర వారం ఆయన నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ రికా ర్డులను సరి చేయాల్సి బాధ్యత అధికారులపై ఉంద న్నారు. గత ప్రభుత్వం సమగ్ర భూసర్వే చేపట్టినప్పటికీ క్షేత్రస్థాయిలో వాస్తవాలు పరిశీలించకుండా ప్రభుత్వ భూములపై కూడా యాజమాన్య హక్కులను కొందరికి అనుకూలంగా మార్చుకున్నారన్నారు. దీంతో ఆ సర్వేపై రైతుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ గ్రామాల్లో తిరిగి సర్వే చేపట్టి రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాల వారీగా



ప్రభుత్వ స్థలాలు గుర్తించి అందులో పేదలు ఇళ్ల నిర్మించుకునేందుకు వీలుగా పట్టాలు ఇచ్చేందుకు ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఇళ్ల కట్టని లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలని. ఈ విషయంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కార్యక్ర మంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, రెండు మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**పలాస, జులై 4(వార్త):** ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బంగారాజు కోరారు. బొడ్డపాడులో శుక్రవారం సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రజల జీవితాలు, జీవనోపాధిపై దాడులను ఉధృతం చేసిందని మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ బిల్లులను ఉపసంహరించాలని, స్మార్ట్ మీటర్ల పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వర రావు, జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, అఖిల భారత కిసాన్ మహా సభ జిల్లా కన్వీనర్ మద్దిల రామారావు, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కుత్తుం దుష్యంత్‌రావు, పోతనపల్లి కామేశ్వరరావు, పిన్నింటి నాగేశ్వరరావు, ఐప్వా నాయ కురాలు కోనారి ఈశ్వరమ్మ, జిల్లా నాయకులు పోతనపల్లి అప్పారావు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

**టెక్కలి, జులై 4(వార్త):** మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలిలో చిన్నబజారు చేపల మార్కెట్‌లో రూ.49 లక్షలతో నిర్మించిన మరుగు దొడ్లు, ఆధునికీకరణ సముదాయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. చేపలు విక్రయిస్తున్న మత్స్యకారులతో మాట్లాడారు. ఏ రకం చేపలు విక్రయిస్తుంది, ఎంతమేర లాభసాటిగా ఉన్నది అడిగితెలుసుకున్నారు. ఆశీలుపై ఆరా తీశారు. ఇకపై ఆశీలు వసూలు లేకుండా చేపల మార్కెట్ దుర్గంధం, అపరిశుభ్రత ఉండకుండా పారిశుధ్య నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. చేపల మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషగిరి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పారదర్శకంగా దుకాణాల కేటాయింపు**

చిన్నబజార్ కిరాణా, కూరగాయల సముదాయంలోని దుకాణాలను పారదర్శకంగా, నిష్పక్ష



పాతంగా కేటాయించాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. గత దుకాణదారుల జాబితా ప్రకారం లాటరీ ప్రాతిపదికన దుకాణాలను కేటాయించాలని సూచించారు.

# వంశధార సాగునీరు సాధనకు పోరాటం ఉధృతం



**మందస, జులై 4(వార్త):** వంశధార సాగునీరు సాధన కమిటీ నాయకులు శుక్రవారం భైరిసారంగపురం, పితాతొలి గ్రామ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మట్ట షణ్ముఖరావు మాట్లాడుతూ వంశధార కాలువ సాధనకు ఉధృత పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మార్పు మన్మథరావు, ఉపాధ్యక్షులు ధర్మార్పు వెంకట్రావు, కొర్ల హేమారావుచౌదరి, నల్ల హడ్డి, వాయలపల్లి మాధవరావు, కొవ్వూరు దాశరధి, దుంపల వైకుంఠరావు, మజ్జి రమణ, ఎం.నారాయణ, దేవాడ నారాయణరావు, గొర్రెల సోమేశ్వరరావు, వాయలపల్లి రవణ, ఉగ్రపల్లి సోమనాదం, కొర్నాన గంగాధర, వాయలపల్లి పాపారావు, కొవ్వూరు దాశరధి రైతులు పాల్గొన్నారు.



## మహనీయులకు నివాళులు

**ఇచ్ఛాపురం, జులై 4(వార్త):** ఇచ్ఛాపురంలోని శాంతినికేతన్ హైస్కూల్లో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తిరెడ్డి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలతో పుష్పాంజలి ఘటించారు. స్వామి వివేకానంద, పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల తో నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ కె.సి.పూరి, ఉపాధ్యాయులు సురేఖ, శంకర్, పద్మజ, శ్రీధర్, శాంతి, రవి, యశోద, జయలక్ష్మి, మీనా, సరోజని పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 123 వర్ధంతి వేడుకలు



**ఇచ్ఛాపురం, జులై 4(వార్త):** స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా బస్టాండ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి బాలబ్రహ్మానంద సరస్వతీ నివాళులర్పించారు. కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి, ఆటోయూనియన్ ప్రెసిడెంట్ యర్రయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 8న విద్యుత్ వినియోగదారుల సదస్సు

**టెక్కలి, జులై 4(వార్త):** విద్యుత్ సమస్యలపై వినియోగదారుల అవగాహన సదస్సును ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు ఏపీఈపిడిసియల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు భగవాన్‌పురం రోడ్డులో గల ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఆ రోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30గంట వరకు సదస్సు జరుగుతుందన్నారు. వినియోగదారులు విద్యుత్ పరిష్కరించుకోవాలని సూచించారు.

## ఉపాధ్యాయుడు చంద్రమోహన్ ఔదార్యం



**మందస, జులై 4(వార్త):** పాఠాలు బోధించమే కాదు.. ఔదార్యంలో కూడా ముందుంటామంటూ ఓ ఉపాధ్యాయుడు రక్తదానం చేశారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న ఓ బాలుడికి మఖరజోలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న చంద్రమోహన్ ఆ నలుగురు ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదానం చేసి, ఆదుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు.

## చెత్తను తొలగించిన మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు

**పలాస, జులై 4(వార్త):** చెత్తను తొలగించిన మున్సిపల్ అధికారులకు వైసిపి పట్టణ అధ్యక్షులు శిస్టు గోపి ధన్యవాదాలు తెలిపారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 18, 19, 20వ వార్డులో రోటరీ నగర్, సూదికొండ, లేబర్ కాలనీ, శివాజీనగర్ పరిసర ప్రధాన రహదారులు, కాలువల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నదని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడాన్ని తాను కలెక్టర్ కార్యాలయ అధికారులకు ఫిర్యాదు చేయగా, వారి ఆదేశాలతో శుక్రవారం మధ్యాహ్నం మునిసిపల్ సిబ్బంది చెత్తను తొలగించారన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546